www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 05, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 225 | పేజీలు: 08 | వెల: 5/-



## నరేగా బచావో సంగ్రామ్
# సమన్వయ కమిటీలో సీతక్క

**9 మందితో కమిటీ ఏర్పాటు**

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)

మిగతా 2లో..



## నల్లమల సాగర్ లింక్‌ను
# ఆపాల్సిందే

- సుప్రీంకోర్టులో సమర్థ వాదనలు వినిపించండి..
- న్యాయ నిపుణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన
- ముంబైలో అభిషేక్ సింఘ్వీతో రేవంత్, ఉత్తమ్ భేటీ..
- తెలంగాణ రిట్ పిటిషన్‌పై నేడు సుప్రీంలో విచారణ

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): గోదావరి నీటి వాటాలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు విస్తరణ పనులను అడ్డుకునేందుకు న్యాయ పోరాటాన్ని ఉధృతం చేసింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున గట్టిగా వాదనలు వినిపించాలని, ఏపీ సర్కారు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న పనులను కోర్టుకు వివరించాలని న్యాయ నిపుణులకు సీఎం సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా అవసరమైన అన్ని సాంకేతిక ఆధారాలతో సిద్ధంగా ఉండాలన్నారు. కాగా, పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ చేపడుతున్న అనుమతుల్లేని విస్తరణ పనులను తక్షణమే నిలిపివేయాలని రిట్ పిటిషన్‌లో ప్రభుత్వం కోరింది. మొదట ఆమోదించిన డిజైన్ మేరకు మాత్రమే పోలవరం పనులు ఉండాలని, స్వరూపాన్ని మార్చి విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా నల్లమల సాగర్ 'ప్రీ ఫీజిబిలిటీ' రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సరికాదని పేర్కొంది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి బోర్డుకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరింది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు

మిగతా 2లో..

## నల్లమలసాగర్‌ను
# నిలువరించండి

**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్..**

**నేడు విచారించనున్న సీజేఐ ధర్మాసనం**



హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 'మిగులు/వరద జలాల పేరుతో గోదావరిపై ఏపీ అక్రమంగా నల్లమలసాగర్ ప్రాజెక్టును నిర్మించాలని చూస్తోంది. ఈ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ, సెగ్మెంట్ 1 కింద ఉండే ప్రస్తుత కనెక్టివిటీ పనుల విస్తరణ, కుడి ప్రధాన కాలువ నిర్మాణ కార్యకలాపాలు చేపట్టకుండా స్టే ఇవ్వండి. కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖల ద్వారా ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు/డీపీఆర్ మూల్యాంకనం చేయకుండా, చట్టబద్ధ అనుమతులు మంజూరు చేయకుండా, ఆర్థిక సహాయం అందించకుండా ఆదేశాలు ఇవ్వండి' అని పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం 251 పేజీలతో తెలంగాణ తరఫున న్యాయవాది సుమంత్ నూకల రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో కేంద్ర జలవనరుల శాఖ, ఆర్థిక, పర్యావరణ శాఖలతోపాటు జీఆర్ఎంబీ, ఆంధ్రప్రదేశ్, కేఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్టు అథరిటీ (పీపీఏ), సీడబ్ల్యూసీలను ప్రతివాదులుగా చేర్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం – 2014, అంతర్‌రాష్ట్ర నదీ జలాల చట్టం, సీడబ్ల్యూసీ, పీపీఏ, కృష్ణా, గోదావరి జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌ల

మిగతా 2లో..





## రేవంత్, ఉత్తమ్‌ల ఇరిగేషన్
# ప్రజెంటేషన్ కరెక్ట్!

- హరీశ్‌రావు ప్రజెంటేషన్ బోగస్
- కేసీఆర్ తోలు తీస్తానంటే.. రేవంత్ నాలుక కోస్తానన్నడు.. తప్పేముంది?
- నాడు కేసీఆర్‌కు ఆంధ్రా నీటి దోపిడీ గుర్తుకు రాలేదా?
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే పంచాయితీ తెరపైకి వస్తుంది
- చంద్రబాబు, జగన్‌లను సీఎం హెూదాలో కేసీఆర్ కలిస్తే తప్పులేదా?.. రేవంత్, బాబు కలిస్తేనే తప్పా?
- కాంగ్రెస్ హయాంలోనే మంజీరా, సింగూరు
- ఆ ప్రాజెక్టుల నీళ్లు తాగే కేసీఆర్, హరీశ్‌లు పెరిగారు
- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి

హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): అసెంబ్లీలో ఇరిగేషన్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు ఇచ్చిన ప్రజెంటేషన్ కరెక్టని, తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఒట్టి బోగస్ అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. హరీశ్ చెప్పినవన్నీ దొంగ లెక్కలు, దొంగ మాటలేనన్నారు. కేసీఆర్ తోలు తీస్తానంటూ మాట్లాడితేనే సీఎం రేవంత్‌రెడ్డి నాలుక కోస్తానని అన్నారని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్లకు అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రావాళ్ల నీళ్ల దోపిడీ గుర్తుకు రాదు.. కానీ ప్రతిపక్షంలోకి రాగానే నీటి దోపిడీ గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. బాబు హయాంలో మంత్రిగా, తెలంగాణకు సీఎంగా ఉన్నప్పుడు కూడా ఆంధ్రావాళ్లతో కేసీఆర్‌కు ఎలాంటి పంచాయితీ లేదని, ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం ఆంధ్రావాళ్లతో పంచాయితీ తెరపైకి వస్తుందన్నారు. ఇందులో మతలబు ఏంటని నిలదీశారు. గాంధీభవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తాను సాగునీటిశాఖ మంత్రి అయ్యాకనే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నట్లుగా ప్రజెంటేషన్‌లో హరీ?అబశ్రీశ్రీషరావు చెప్పారని, ఆ విషయాలను అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదన్నారు. "కాళేశ్వరం కట్టాకే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమీ చేయలేదా? మంజీరా,

మిగతా 2లో..

## సరికొత్త హంగులతో వైభవంగా
# సమ్మక్క-సారలమ్మ మహాజాతర



- మేడారం జాతరకు ప్రత్యేక లోగో
- విభిన్నంగా శిలాఫలకం.. ఓ వైపు స్థల పురాణం మరోవైపు సీఎం ఆవిష్కరణ చేసే వివరాలు
- గద్దెల ప్రాంగణాల్లో విద్యుద్దీపాల అలంకరణ
- 12 నాటికి పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు
- 18న మేడారానికి సీఎం రేవంత్.. అక్కడే బస
- 19న ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- మొక్కులు చెల్లించిన తర్వాత దావోస్‌కు.
- మేడారానికి ఆదివారం 2 లక్షల మంది భక్తులు
- మంత్రి సీతక్కతో కలిసి వన దేవతలను దర్శించుకున్న మంత్రి పొంగులేటి
- జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

హైదరాబాద్/తాడ్వాయి,(వార్త వేదిక సూర్య): సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈసారి సరికొత్త హంగులతో వైభవంగా జరగనుంది. గద్దెల ప్రాంగణం, జంపన్నవాగుతోపాటు జాతర జరిగే ప్రాంతం మొత్తాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. అభివృద్ధి పనుల్లో 95 శాతం పనులు జరిగాయని, ఈ నెల 12 నాటికి పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. జాతర కోసం ప్రత్యేకంగా లోగోను రూపొందించారు. గద్దెల నుంచి చిలుకలగుట్టకు వెళ్లే మార్గంలో కుడివైపు ప్రత్యేకంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. లోగో, శిలాఫలకం, రాత్రి సమయంలో ప్రాంగణం కనిపించే తీరుపై ప్రభుత్వం రూపొందించిన నమూనా చిత్రాలు 'ఆంధ్రజ్యోతి'కి లభించాయి. వాటి ప్రకారం..

**లోగో, శిలా ఫలకం, ఇతర ఏర్పాట్లు ఇలా..**

'సమ్మక్క-సారలమ్మ జాతర- మేడారం' పేరు ఉన్న ఈ లోగో వెనుకభాగంలో పచ్చదనానికి

మిగతా 2లో..



# బీఆర్ఎస్‌లో తోకే కుక్కను ఊపుతోంది!

**అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం హరీశ్‌దా, బీఆర్ఎస్‌దా?**

**బయట సభలు పెడితే ఎవరు నమ్ముతారు?: కవిత**



సూర్యాపేట, (వార్త వేదిక సూర్య): సాధారణంగా కుక్క తన తోకను ఊపుతుందని.. కానీ బీఆర్ఎస్‌లో తోకనే కుక్కను ఊపే పరిస్థితి వచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యులు హరీశ్‌ను తిడితే.. బీఆర్ఎస్ వారందరినీ సభకు రాకుండా హరీశ్‌రావు సొంత నిర్ణయంతో సమావేశాలను బహిష్కరించారని ఆరోపించారు. మరి కాంగ్రెస్ వాళ్లు కేసీఆర్‌ను తిడితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీఆర్ఎ?లో ఓ గ్రూపును తయారు చేసుకుంటున్నారని.. బాయ్‌కాట్ డ్రామా కచ్చితంగా ఆయనదేనని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లిలో కవిత మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలన్న నిర్ణయం హరీశ్‌రావు తీసుకున్నదా? లేక బీఆర్ఎస్ పార్టీ నిర్ణయమా? అనేది ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అది కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే క్షమించరాని తప్పుచేసినట్లేనని.. అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వదిలి బయట సభలు పెడితే ఎవరు నమ్ముతారని పేర్కొన్నారు. ప్రతిపక్షమే లేకుండా సభ జరగడంతో పాలకపక్షం అడ్డగోలుగా అబద్ధాలు చెప్పిందని కవిత ఆరోపించారు. కృష్ణా నదిలో తక్కువ నీటివాటాకు

మిగతా 2లో..

## పులుల సంరక్షణకు
# చర్యలు తీసుకోవాలి

**వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు**

**అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు**



హైదరాబాద్,జనవరి4(వార్త వేదిక సూర్య): ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ఖమ్మంలో ఈనెల 18 న జరుగు సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి

**- పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తారీఖున ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు గత 100 సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు వచ్చిన ప్రజల పక్షన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు.




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 18 వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు మేధావులు పాల్గొని ఈ యొక్క బహిరంగ సభ ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ,సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, రోషణ గారు అంజయ్య, కడవేరు కౌసల్య. కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లగిరి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రమదానం

**చౌటుప్పల్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** ఎల్లగిరి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చేసిన సేవలను, సమాజానికి అందించిన విద్యా-సామాజిక కృషిని స్మరించుకుంటూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కందకట్ల సురేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ భవానితో పాటు వార్డ్ మెంబర్స్ కొత్త మౌనిక బాలరాజు,కొత్త సంతోష నర్సింహా,బాలగోని శివ శంకర్,కొత్త పూజ ప్రవీణ్,మేకల సందీప్ రెడ్డి,పంబాల్ల బాల మల్లేష్, మొహమ్మద్ ఇబ్రహీమ్ తదితరులు పాల్గొన్నారు.మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో





హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాల పరిశుభ్రత, శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ శ్రమదానం చేపట్టారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, సమానత్వం, విద్య, సామాజిక బాధ్యత వంటి విలువలను గ్రామాభివృద్ధిలో అమలు చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు.

## సావిత్రి భాయి పూలే

అక్షర బాణాలు సంధించి
పిరికితన మూలలను కూల్చేసిన ధీశాలివి

అక్షర జ్ఞాన అమృతధారలతో
మహిళల జీవితాన ఆనందము
నింపిన వెలుగు జ్యోతివి

బాల్య వివాహాలు ఎదిరించి
చదువులను కానుకగా ఇచ్చిన
చదువులతల్లివి నీవు

సమాజపు చీకట్లను చేండాడి
అతివల్లో జ్ఞాన కాంతిని నింపిన
విప్లవ జ్యోతివి నీవు

అక్షరం ముక్క నోచుకోని కాలాన
ఎన్నో అడ్డంకులు అవమానాలు
ఎదురైన వెనకడుగు వేయకుండా
మహిళా అభ్యున్నతికి కృషిచేసిన
ధీరవనితవు

తొలి మహిళాఉపాధ్యాయురాలుగా




స్త్రీ శక్తి ని ప్రపంచానికి చాటినావు

వితంతువు ల కన్నీళ్లు తుడిచి
అక్షర మాత్ర వేసి సమాజ కట్టుబాట్లు
తుంచేసి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించిన
కరుణామూర్తివి

సావిత్రి భాయి పూలే గారి జయంతి
సందర్భంగా
మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

**- మంజుల పత్తిపాటి**
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ
చరవాణి 9347042218



# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి**

**చౌటుప్పల్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు శనివారం రోజున సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, అధ్యక్షతన చౌటుప్పల్ మున్సిపల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గారు విచ్చేసి మాట్లాడుతూ త్వరలో జరగ బోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులుగా, పనిచేసిన గ్రామాలలో నిజాయితీగా, నిస్వార్ధంగా, గ్రామాల అభివృద్ధికై పాటుబడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ఉందని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సమావేశాలలో అడ్డదారిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లను విద్యుత్ సవరణ బిల్లులను, జి రాం జీ బిల్లులను, న్యూక్లియర్ రియాక్టర్లకు ,ప్రైవేటు వ్యక్తులకు అవకాశం కల్పించడం లాంటివి వెంటనే విరమించుకోవాలని వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని అన్నారు.




ఈ లేబర్ కోడ ల వలన కార్మికులు సమ్మె హక్కును, కోల్పోతున్నారని ఉద్యోగ భద్రత ఉండదని, కనీస వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన చేస్తుందని అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను వెలికి తీసి సమస్యల సాధనకై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాలు, మున్సిపాలిటీల, అభివృద్ధికై నిస్వార్ధ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు .కావున జరగబోయే ఎన్నికల్లో మద్యానికి, డబ్బులకు, లొంగక ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్ ,ఎండి ఖయ్యూం, బొడ్డు అంజిరెడ్డి ,గుణముని ఐలయ్య ,బొడ్డు రాజు, తూర్పునూరి మల్లేశం, చికూరి ఈ దయ, సిలువేరు జంగయ్య, భావనలపల్లి స్వామి ,కనకయ్య ,రాములు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, చింతకింది పాండు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## చౌటుప్పల్ కోర్టుకు తొలి ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహ రెడ్డి నియామకం

**చౌటుప్పల్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఆయన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

చౌటుప్పల్ మండలం,పెద్ద కొండూరు గ్రామ పరిధికి చెందిన వాకిటి నరసింహారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో న్యాయవిద్యను పూర్తి చేసారు. 2010 సంవత్సరంలో తెలంగాణ బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా నమోదు చేసుకొని 2010 సంవత్సరం నుంచి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. న్యాయవాదిగా తొలిసారి రంగారెడ్డి జిల్లా కోర్టులో తన ప్రాక్టీస్ ను





మొదలు పెట్టారు.

అనంతరం 2021 లో తొలిసారి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేసినప్పటి నుండి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ తెలంగాణ బార్ కౌన్సిల్లో గుర్తింపు పొందిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాను గెలుపొంది తన సేవలను అందించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన వాకిటి నరసింహారెడ్డి మాట్లా డుతూ.. తనను ప్రభుత్వం న్యాయ వాదిగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తాను బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చౌటుప్పల్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది అవసరాన్ని గుర్తిస్తూ ఏర్పాటు చేయాలని అప్పటి న్యాయశాఖ కార్యదర్శికి పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చౌటుప్పల్ కోర్టుకు మొదటి ప్రభుత్వ న్యాయ వాదిగా తనను నియమించడం సంతోషంగా ఉందన్నారు.

చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డి నియామకం పట్ల తోటి న్యాయవాదులు,పట్టణ పుర ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సరికొత్త హంగులతో వైభవంగా సమ్మక్క-సారలమ్మ మహాజాతర

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీకగా ఆకుపచ్చ రంగు, దానిపై ప్రధాన ద్వారాన్ని తలపించేలా తోరణం.. మధ్యలో తల్లుల గద్దెను ఏర్పాటు చేశారు.గద్దెల నుంచి చిలుకలగుట్టకు వెళ్లే ప్రధాన మార్గానికి కుడివైపున భారీ శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దానిపై ఒకవైపు స్థల పురాణం, మరోవైపు సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించే వివరాలను ఉంచను న్నారు. ఇందుకోసం రెండు, మూడు డిజైన్లను పరిశీలిం చారు. అందులో ఈ డిజైన్కు మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది.

గద్దెల ప్రాంగణమంతా ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. ప్రధాన ద్వారాన్ని మరింత ప్రత్యేకంగా సిద్ధం చేయనున్నారు. రాత్రిపూట గద్దెల ప్రాంగణం, ద్వారాలు, ప్రాకారాలు కాంతులతో మెరిసిపోనున్నాయి.

**19న సీఎం చేతుల మీదుగా ప్రారంభం**

పునర్నిర్మాణ పనులను సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 19న ప్రారంభించనున్నారు. సీఎం 18వ తేదీనే మేడారానికి చేరుకుని బస చేస్తారు. 19న ప్రారంభోత్సవం చేసి, సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లిస్తారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు చేరుకుని, దావోస్ సదస్సు కోసం వెళ్లనున్నారు. అయితే సీఎం దావకు వెళ్లనున్న నేపథ్యంలో.. ప్రారంభోత్సవాన్ని ఒకరోజు ముందే చేసే అవకాశం కూడా ఉందని అధికారులు చెబుతున్నారు.

## బీఆర్ఎస్‌లో తోకే కుక్కను ఊపుతోంది!

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పుకొంటూ హరీశ్‌రావు సంతకం చేశారన్న అధికార పక్షం ఆరోపణలపై ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి యాదగిరి రాసిన పాట స్ఫూర్తితో నిజాంపై పోరాటం చేశామని, అదే స్ఫూర్తితో తాను గుంట నక్క మీద యుద్ధం చేస్తున్నానని కవిత చెప్పారు. తాను గుంటనక్క అనే వ్యక్తిని అందరూ హరీశ్‌రావు అంటారని పేర్కొన్నారు. హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలపై తనకు వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదని, అడ్డగోలుగా అవినీతి చేసినవారిపై తాను మాట్లాడుతూనే ఉంటానని చెప్పారు. జగదీశ్‌రెడ్డి మనుషులకు దేవుళ్లు, చెరువులంటే లెక్క లేదని, వారు ఆక్రమించిన చెరువులపై ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. కేసీఆర్‌ను ఉరితీయాలని రేవంత్‌రెడ్డి అంటున్నారని, కృష్ణా జలాల అంశంలో తెలంగాణకు నష్టం చేస్తున్న రేవంత్‌రెడ్డిని రెండుసార్లు ఉరితీయాలని కవిత వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో సీఎం ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాగా, సబ్ జైలు రిమాండ్‌లో ఉన్న సమయంలో అనారోగ్యంతో మృతిచెందిన కోదాడ వాసి కర్ల రాజేశ్ కుటుంబాన్ని కవిత పరామర్శించారు. ఈ ఘటనపై ప్రభుత్వం సరైన విచారణ చేయటం లేదని ఆరోపించారు.

## పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు. బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్టు, చర్లబూత్కుర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు

జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేట గాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## నరేగా బచావో సంగ్రామ్
## సమన్వయ కమిటీలో సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ 'నరేగా బచావో సంగ్రామ్' పేరుతో ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేసింది. ఈ నిరసన కార్యక్రమాల అమలు పర్యవేక్షణకు తొమ్మిది మందితో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ కన్వీనర్‌గా రాజ్యసభ సభ్యుడు అజయ్ మాకెన్‌ను నియమించింది. కాంగ్రెస్ అధిష్ఠానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కమిటీలో తెలంగాణ నుంచి మంత్రి సీతక్కకు అవకాశం కల్పించారు. ఇతర సభ్యులుగా జైరాం రమేశ్, సందీప్ దీక్షిత్, డాక్టర్ ఉదిత్ రాజ్, ప్రియాంక్ ఖర్గే, దీపికా పాండే సింగ్, డాక్టర్ సునీల్ పన్వార్, మనీశ్ శర్మ ఉన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆమోదం మేరకు ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

## నల్లమల సాగర్ లింక్‌ను ఆపాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారు చేస్తోందని, దీనికి ఎలాంటి పర్యావరణ అనుమతులు ఇవ్వకూడదని, అలాగే కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందకుండా ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. కాగా, ముంబైలో సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు.

## నల్లమలసాగర్‌ను నిలువరించండి

(మొదటి పేజీ తరువాయి)

అవార్డులు, భౌగోళికంగా ఉల్లంఘన అంశాలను ఇందులో ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీరుపై ఇప్పటికే.. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జలసంఘం, పీపీఏ, నేషనల్ వాటర్ డెవల్‌పమెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ), కృష్ణా, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులకు సైతం ఫిర్యాదు చేశామని పిటిషన్‌లో పేర్కొంది. గతంలో ముల్లపెరియార్ డ్యామ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ పిటిషన్‌లో గుర్తు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వరద జలాల పేరుతో పీబీ లింకు, పీఎన్ లింకు ప్రాజెక్టులను ఏపీ చేపడుతోందని ఆరోపించింది. దీనికి సంబంధించిన ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ (పీఎ?అబశ్రీశ్రీఫఆర్)ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించినట్టు తెలిపింది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల మేరకు పీఎఅబశ్రీశ్రీఫఆర్‌కు సూత్రప్రాయంగా అంగీకారం లభించిన తర్వాతే డీపీఆర్ తయారు చేయాల్సి ఉంటుందని, ఏపీ ఇవేమీ పట్టించుకోవడం లేదని ఆరోపించింది. ఏపీ ప్రభుత్వం సమర్పించిన పీఎ?అబశ్రీశ్రీఫఆర్‌పై తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు సైతం అభ్యంతరాలను వ్యక్తం చేశాయని గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ తీరును కేంద్రం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవటంతో కోర్టును ఆశ్రయిస్తున్నట్టు తెలిపింది. తక్షణమే ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని, ఈ విషయంలో ఎటువంటి సహాయం అందించవద్దని కేంద్రాన్ని ఆదేశిం చాలని విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు సోమవారం విచారణకు రానుంది. ఈ కేసులో బలమైన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఏపీ ప్రభుత్వం నియమించుకుంది. ఆదివారం ఢిల్లీలో ఆయనతో రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులు సమావేశమై ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేశారు.

## రేవంత్, ఉత్తమ్‌ల ఇరిగేషన్ ప్రజెంటేషన్ కరెక్ట్!

(మొదటి పేజీ తరువాయి)

సింగూరు ప్రాజెక్టులను ఎవరు కట్టారు? అవి కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టినవి కావా? మంజీరా, సింగూరు నీళ్లు తాగే కేసీఆర్, హరీశ రావులు పెరిగారు. ఆ చరిత్రను వారు మరిచి పోవద్దు!" అంటూ హితవు పలికారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల పనులు 90% గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని, మిగిలిన 10% పనులు పూర్తి చేయాలంటూ కేసీఆర్‌ను అడిగినా పదేళ్ల పాలనలో పట్టించుకోలేదన్నారు. రూ.7,600 కోట్లు ఖర్చు పెడితే కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తయ్యేవని, పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందేదని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి అడిగినందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్‌లను సభ నుంచి సస్పెండ్ చేసిన విషయం హరీశ్‌కు గుర్తు లేదా అని నిలదీశారు.ఏపీకి చంద్రబాబు, జగన్‌లు సీఎంలుగా ఉన్న పుడు వారితో సీఎం హోదాలో కేసీఆర్ సమావేశమైతే తప్పులేదు కానీ సీఎంల హోదాలో రేవంత్‌రెడ్డి, చంద్రబాబులు సమావేశమైతే హరీశ్‌రావుకు తప్పొచ్చిందా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మోటకొండూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

**మోటకొండూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** మోటకొండూరు కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్దులు మరియు కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు.సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ , ఒకటవ వార్డు బాల్ద సంధ్య మధు, రెండవ వార్డు రేగు మల్లేష్, నాలుగవ వార్డు నకిర్త యాదమ్మ ఉప్పలయ్య , ఏడవ వార్డు బుగ్గ సిద్దులు , ఎనిమిదవ వార్డు ఆలేటి నాగరాజు , 11వ వార్డు బుగ్గ నాగరాజు , 12 వ జూకంటి మధు కి సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువాతో సత్కరించి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కురుమ సంఘం అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు ,కురుమ కులస్తులు , మాజీ ప్రజా ప్రతినిధులు ,యువకులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ సోమిరెడ్డికి ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం), జనవరి 04 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ సోమిరెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభా



కాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ కొత్త లక్ష్మ రవి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాల ఆవిష్కరణ

**మోటకొండూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పండుగ సందర్భంగా మాటూరు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మోట




కొండూరు మండల మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఎరుకల గణేష్, బైరపాక రవి జంపాల చందు బైరపాక సతీష్ మంతపూరి ఉమేష్ పాల్గొనడం జరిగింది.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి రేకుల షెడ్డు నిర్మాణం..

**మోత్కూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఉన్నట్టువంటి ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం (జంట నాగులకు నీడను కల్పించటం) కోసం యుపిఎస్



ఎస్ఎంసి మాజీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కోమటి జనార్ధన్ లు కలిసి ఆదివారం నాడు సుమారు 22 వేల రూపాయలతో రేకుల షెడ్డును నిర్మించారు. భక్తుల సౌకర్యార్థం కోసం రేకుల షెడ్డును నిర్మించిన కళ్యాణ్, జనార్ధన్ లపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.


# ఉపాధి హక్కును హరించే జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

### బొల్లు యాదగిరి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

**మోత్కూరు,జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
ఉపాధిని హరించే జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం నాడు మోత్కూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీ రామ్ జీ చట్టాన్ని తేవడం గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మి కులకు, కూలీలకు చేసిన ఉపాధి లేకుండా ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఉపాధి హామీ లేకుండాన్ చేయడమంటే దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజని అన్నారు.. ఉపాధి హామీ చట్టం ఎవరో తెచ్చిన పథకం కాదని. .ప్రజల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హక్కు పేర్కొన్నారు. 2005లో తీసుకొచ్చిన ఈ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వ తమ ఇష్టానుసారంగా ఇవ్వబడే భిక్షగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజులలోనే గ్రామీణ ప్రాంతాలల్లో ప్రజలకు పని పొందే హక్కుగా ఉన్న చట్టాన్ని కార్పోరేట్ శక్తుల కోసం




కూల్చివేశారని, పేదల ఉపాధిపై వారి జీవనంపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ మోడల్ను అమలు చేసిందని విమర్శించారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే నేడు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా తొలగించి మతతత్వ రంగును పూద్చడానికి రాంజీ వచ్చే విధంగా బిల్లును తీసుకొచ్చారని. ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతాంగానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఇచ్చిన స్పూర్తితో 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించడానికి జీ రాంజీ చట్టాన్ని రద్దు కోసం రైతులు, వ్యవసా య కార్మికులు, కార్మికులు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్య వాద శక్తులు, అందరూ ఐక్యంగా ఈ పోరా టంలో కలిసి రావాలని యాదగిరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాది రెడ్డి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీఐటీయూ జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహ్మా సీఐటీయూ మండల కన్వీనర్ సామాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలి

### - ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మోత్కూరు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక ఎల్ ఎన్. గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే భేదాభిప్రాయాలు పక్కకు పెట్టి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు. ఈ సమావేశానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అధ్యక్షత వహించారు..

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి,, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు చింతల విజయ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్ కుమార్ మాజీ కౌన్సిలర్లు ఎన్.ఎస్. యు.ఐ యూత్ కాంగ్రెస్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## మైసమ్మ గుడి-జియాపల్లి నక్ష బాటను పునరుద్ధరించాలి

**యాదాద్రి భువనగిరి, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
బొమ్మలరామారం మండలం బొమ్మలరామారం మండలంలోని గట్టు మైసమ్మ గుడి నుంచి జియాపల్లి గ్రామానికి వెళ్లే సర్వే నెంబర్ఉ50లో ఉన్న నక్ష బాటను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. తాతల కాలం నుంచి వినియోగంలో ఉన్న ఈ పాత నక్ష బాట ప్రస్తుతం అడ్డంకులకు గురవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ బాటను పునరుద్ధరిస్తే పరిసర గ్రామాల ప్రజలకు, అలాగే గట్టు మైసమ్మ గుడికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభంగా మారతాయని వారు పేర్కొన్నారు. నక్ష బాట పునరుద్ధరణ గ్రామాభివృద్ధికి కూడా ఎంతో దోహదపడు తుందని, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి తొలగింపులు లేకుండా బాటను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైలెట్ రాజేష్ పండుగ రాజు (దేవస్థాన కమిటీ చైర్మన్), కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాదుల చిన్న, రఘు యాదవ్, వార్డ్ సభ్యులు పండుగ రామకృష్ణ, బండి సంధ్య, నవీన్ గౌడ్, మైలారం ఈశ్వర్, దాసరి కృష్ణారెడ్డి, జూపల్లి లింగం, రసాల బాలరాజు, పండుగ మహేష్, కుశంగల భాస్కర్, నాయిని భాస్కర్, ముక్కెర్ల శ్రీకాంత్, పండుగ అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు సంతపల్లె పట్టణాలలో కలయిక...

### - వ్యాపారులలో సంతోషం


**మోత్కూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** గతంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న మోత్కూరు మున్సిపాలిటీగా మారినప్పటికీ గ్రామీణ వాతావరణాన్ని ఇప్పటికీ చెరిగిపోనివ్వని పట్టణంగా మోత్కూరు నిలుస్తోంది. అభివృద్ధి బాటలో ముందుకెళ్తూనే, వ్యవసాయం, కూలీ పనులు, చిరు వ్యాపారాలతో జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రజల జీవనశైలి మోత్కూరుకు ప్రత్యేక గుర్తింపునిస్తోంది. ఒకప్పుడు పశువులు, మేకలు, గొర్రెల విక్రయాలు ఈ సంతలో బహిరంగంగా జరిగేవి. ఆ రోజుల్లో రైతులు, అమ్మకాలు కొనుగోలు నిర్వహించే వారు. వ్యవసాయ రంగంలో యాంత్రిక పరికరాలు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో పశువుల సంత ప్రాధాన్యం క్రమంగా తగ్గింది. అయినాప్పటికీ సంత సంస్కృతి మాత్రం మోత్కూరులో రూపం మార్చుకొని కొనసాగుతోంది. ప్రస్తుతం మోత్కూరు పాత బస్టాండ్ ప్రాంతం ఆదివారం సంతకు కేంద్రంగా మారింది. ప్రతి ఆదివారం మధ్యాహ్నం నుంచే పరిసర గ్రామాల నుంచి రైతులు తాజా కూరగాయలు, ఆకుకూరలు, నిత్యవసర సరుకులు ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తూ ఉంటారు. నేరుగా రైతుల నుంచే సరుకులు లభించడంతో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో సంతకు తరలివచ్చి కొనుగోళ్లు చేస్తున్నారు.కూరగాయల విక్రయాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ వ్యాపారం చేసే చిరు వ్యాపారులు సైతం ఈ సంతలో తమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఐస్క్రీమ్ వాహనాలు దుస్తువులు, వంట సామాగ్రి, కిరాణం, స్టీల్ పాత్రలు, పిల్లలకు ఉపయోగపడే బొమ్మలు, గాజులు వంటి వస్తువులతో సంత ప్రాంగణం చిన్న జాతరను తలపిస్తోంది. సంత జరుగుతున్న సమయాలలో కొనుగోళ్ల కోసం ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో, పాత బస్టాండ్ ప్రాంతం కిటకిటలాడుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సంత అందుబాటులో ఉంటుంది. అందుబాటు ధరలల్లో కూరగాయలు, అవసరమైన వస్తువులు లభిస్తుండటంతో పట్టణ ప్రజలు ఇక్కడికి చేరుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఆట బొమ్మలు, గాజులు, వివిధ రూపాలలో ఉన్న వస్తువులు ఉండటంతో గ్రామ సంతకు మరింత శోభను తీసుకొస్తున్నాయి. పిల్లలకు ఆకర్షిణితమైన బొమ్మలు ఉండడంతో సాయంత్రం సమయంలో ఈ స్టాళ్ల వద్ద పిల్లలు ఉత్సాహంగా కనిపిస్తున్నారు



మున్సిపల్ పరిధిలోని ఆధునికత పెరుగుతున్న గ్రామీణ సంస్కృతిని వదలని వివిధ వ్యాపార వర్గాలు. మోత్కూరులో ప్రతి ఆదివారం సంత చిరు వ్యాపారులకు ఉపాధి కల్పిస్తూ ప్రజలకు చౌక ధరలలో వస్తువులు అందిస్తూ ప్రతి పట్టణ సమన్వయ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ సంత ఒకింత చిరు వ్యాపారులకు కొంత ఊరట కలిగిస్తుంది.

## నర్సాపురం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**మోత్కూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో మోత్కూరుకు ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. టెట్ పరీక్ష వెళ్లే క్రమంలో పల్సర్ బైక్పై భువనగిరికి వెళ్తుండగా వలిగొండ ప్రధాన (జాతీయ ) రహదారిపై లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. .మృతులు మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బోళ్ల దీక్షత్ అలియాస్ బన్నీ (21) దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కుక్కల సాయికుమార్ (22 ) గా వలిగొండ పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదాన్ని బట్టి చూస్తే వాహనం వేగంగా ఉండటంతోనే ఘటన స్థలంలోనే మరణించారని తెలుస్తుంది. ఈ.ఘటన స్థలానికి సమాచారం అందుకున్న వెంటనే బంధువులు, గ్రామస్తులు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇరు కుటుంబాలల్లోనూ ఒక్కగానొక్క కొడుకులే కావడంతో వారి మృతి కుటుంబాలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. తల్లిదండ్రుల ఆర్తనాదాలు అక్కడున్న వారి హృదయాలను కలచివేశాయి .ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలన





చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రమాదం వలిగొండబిబి తొర్రూరు ప్రధాన రహదారిపై వాహనాల వేగ నియంత్రణ, భద్రతను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు అందరూ కలిసి నారాయణపురం స్థానిక చౌరస్తాలో శాలువా కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితమైనటువంటి గొప్ప వ్యక్తి ప్రేమ్చందర్ రెడ్డి అని ఆయన సేవల గురించి చెప్పుకొచ్చారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేరుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు నెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు జి.సునీతకు సన్మానం

**నల్లగొండ,జనవరి 04 (వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించినందుకు, ఎంపిపిఎస్ శేషమ్మ గూడెం ఎస్ జి టి ఉపాధ్యాయురాలు జి. సునీత సావిత్రి భాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం..2026 కు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో తెలంగాణ బి.సి. మహిళా సంక్షమ సంఘం, సావిత్రి భాయి వుమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# మోటకొండూరులో సీసీ కెమెరాల ఏర్పాటుకు చామల ఫౌండేషన్ విరాళం

**మోటకొండూర్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండల కేంద్రంలో సి సి కెమెరా ల ఏర్పాటుకు చామల ఫౌండేషన్ ఫౌండర్స్ చామల బానుచందర్ రెడ్డి, ఉదయచందర్ రెడ్డి లు మోటకొండూర్ ఎస్ ఐ డి అశోక్ కు 60 వేల రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివా రణకు రోడ్డు ప్రమాదా ల్లో వాహనాలను గుర్తిం చేందుకు సీసీ కెమెరా లు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్ట వచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. అనంతరం చామల భాను చందర్ రెడ్డి, ఉదయ్ చందర్ రెడ్డి లను ఎస్సై శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో చామల మహేందర్ రెడ్డి, సర్పంచ్ భూమండ్ల జేయమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకంటి మదు, బుగ్గ కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండల అభివృద్ధికి నిరంతరం కృషి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం నాడు మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు మరో 20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరగనున్నట్లు తెలిపారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు, మున్సిపల్ పరిధిలో ఉన్న గ్రామాల అభివృద్ధికి కూడా పాటుపడనున్నట్లు చెప్పారు..తన రెండు సంవత్సరాల పరిపాలన కాలంలో నియోజకవర్గానికి 3 వేల 622 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ పేరిట త్వరలో రెండున్నర కోట్లతో స్టడీ సర్కిల్ ని కూడాఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మోత్కూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు 165 ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల



చొప్పున మంజూరై ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. కొన్ని పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా చేశారన్నారు. మరో 29 ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రొసెడింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మోత్కూరు నుంచి రాజన్న గూడెం వరకు బిటి రోడ్డు కూడా త్వరలో పూర్తిచేయనున్నట్లు, బిక్కేరు వాగుపై ఉన్న బ్రిడ్జి వెడల్పుకు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. అదే విధంగా త్వరలో మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు కానున్నదని సామేల్ అన్నారు. పట్టణంలో సిసి రోడ్ల లాంటి మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, డాక్టర్ గుర్రం లక్ష్మనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిలమల్లు, నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు ముద్దం.జయశ్రీ,, కురిమిళ్ళ ప్రమీల, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

**మోత్కూరు,జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సంక్షమానికి పెద్దపీట వేసి దళితులు ఆర్థికంగా ఎదగాలని గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం నవంబర్ 2023 లో దళిత బంధు పథకాన్ని అమలు చేసింధని దళిత బంధు లబ్ధిదారులు పేర్కొన్నారు.

ఆదివారం వాడు వారు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విడతల వారిగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించిందని, ఈ పథకంలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన 254 మంది లబ్ధిదారులను ఎంపికచేసి, వారి వ్యక్తిగత అకౌంట్ లలో 3 లక్షల రూపాయలు జమచేసుందన్నారు. ఆ అసెంబ్లీ ఎన్నికలు రావడంతో అకౌంట్ లు



ఫ్రీజింగ్ చేశారని,

ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన లబ్ధిదారులు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు , హుజురాబాద్ మిర్యాలగూడ. , భువనగిరి రెండవ విడత దళిత బంధు పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు అడ్డగూడూరు మండలాల పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం నాడు మోత్కూరుకు వచ్చిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ కు దళిత బంధు లబ్ధిదారులు వినతి పత్రాన్నిఅందజేశారు.

ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు చెడిపెల్లి రఘుపతి, చుక్క వెంకన్న, బందెల శ్రీనివాస్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ విష్ణు, మోత్కూరు రమేష్, కూరెళ్ళ వెంకన్న, దాసరి నరేష్, బోనాల మహేందర్, ఎర్రబెల్లి పరశురాములు, మెంట నగేష్ బాలెంల మధు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణంలోని 700 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలని

# ఈనెల 7న ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయండి

**భువనగిరి, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
భువనగిరి పట్టణంలో అనేకమార్లు ఇండ్ల స్థలాల కోసం అనేక ఉద్యమాలు చేసిన పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించ లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ బోనగిరి పట్టణంలో ఆరు నెలల క్రితం 700 సర్వే నెంబర్లు పట్టాలు ఇచ్చిన వారికి ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి అందరూ కలిసి 700 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న సందర్భంగా కలెక్టరు ఆర్డీవో ఎమ్మార్వో పట్టాదారులకు హామీ ఇవ్వడంతో ఆ స్థలం నుంచి వెళ్లవలసి వచ్చినది నెల రోజులలో ఆ భూమిని సదురు చేసి పట్టాదారులకు ఇస్తామని హామీ మేరకు పోలీసులు కూడా జోక్యం




చేసుకొని ఒక నెల రోజులు సమయం ఇవ్వాలని కోరినప్పటికీ 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉన్నారు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు జోక్యం చేసుకొని ఇల్లు లేని వారికి అందరికీ పట్టాలు ఇవ్వాలని అందుకే ఈనెల 7న తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నాను చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ ధర్నాకు ఇల్లు లేని అందరూ నిరుపేదలందరూ పాల్గొని ధర్నాలు జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య బందెల ఎల్లయ్య వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో వచ్చే మార్పులపట్ల అప్రమత్తంగా ఉండండి

**- టిపీడీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పీ.బీసిరెడ్డి**

**యాదాద్రి భువనగిరి, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో రాబోయే రోజుల్లో వచ్చే మార్పులకు ఇంజినీర్లు అప్రమత్తంగా ఉండాలని, సంస్థ ప్రగతికి ప్రతీ ఒక్కరు కర్తవ్య దీక్షతో పనిచేసి వినియోగదారుల మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర పవర్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీ.బీసిరెడ్డి దిశానిర్దేశం చేశారు. ఆదివారం ఉదయం సంఘం నూతన డైరీ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ 1999 లో పూర్వ ఏపిఎస్ఈబీ నాలుగు కంపెనీలుగా విడగొట్టిన తర్వాత నుండి గత పాతిక సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని, మారిన పరిస్థితులకనుగునంగా విద్యుత్ ఇంజనీర్లు సంస్థ పురోభివృద్ధికి వ్యూహాలు రచించి ఆర్థికంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేయబోయే మూడో డిస్కం విదివిధానాలు చర్చించాలని, దాని మనుగడకు యాజమాన్యాలు ఏకపక్షంగా కాకుండా ఉద్యోగులను కూడా భాగస్వాములను చేసి సూచనలు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ ఏడు ఏప్రిల్,1 నుండి అమలుపర్చబోయే పీఆర్సి ఆమోదయోగ్యంగా ఉండటానికి అన్ని సంఘాల జేఏసి ఏక తాటిపై ఉండి కృషిచేయాలని వివిధ సంఘాల నాయకులకు




పిలుపునిచ్చారు.

ప్రైవేటు విద్యుత్ తక్కువ ధరకు లభిస్తుందన్న సాకుతో జెన్కో థర్మల్ ప్లాంట్ల ఉత్పత్తి తగ్గిస్తున్నారని, వాటిని పూర్తిస్థాయిలో నడిపించి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఉద్యోగుల బదిలీలు ప్రస్తుతం నిలిపివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, సానుకూలంగా ఫలితం వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ తాజుద్దీన్ బాబా, నాయకులు ఇంద్రసేన, రాజా, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, నరేందర్, ప్రతాప్ రెడ్డి, సీతారామరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.


# ఆత్మకూరులో ఉచిత దంత వైద్యశిబిరం ప్రారంభం

**ఆత్మకూరు (ఎం), జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో సిద్దాపురం ఏనుగు సత్యనారాయణ రెడ్డి ఫాం హౌజ్ లో ఉచిత దంత వైద్య శిబిరం యుఎస్ఏ కు చెందిన డాక్టర్ ఉజ్వల్ రెడ్డి గుమ్మి నిర్వహించారు. ఈ నాలుగు రోజులు నడిచే శిబిరంలో మొదటి రోజు 30 మంది పేషెంట్ లకు వైద్య సదుపాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని మిగతా వైద్య సేవలు కొరకు హైదరాబాద్ పంపుతామని తెలిపారు.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటీసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ఆత్మకూరు మాజీ ఎంపిపీ ప్రతికంఠం హేమలత రాజు,పల్లెర్ల గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, రెడ్ క్రాస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, సభ్యులు తవిటి మురళీ ,జెట్ట యాదగిరి ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఎన్ఆర్ఐ లు గుమ్మి దయానంద్, ఏనుగు వెంకట రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, ఏనుగు రామ లక్ష్మరెడ్డి, మాద నర్సయ్య, తుమ్మల నర్సరెడ్డి, జక్కుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యని కలసిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్

**గుండాల, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** సీతారాంపురం ఎన్నో ఏళ్ల నుండి విద్యుత్ సమస్యలు మరియు సీతారాంపురం గ్రామం నుండి వెల్మజాల గ్రామం మీదుగా జీడికల్ వరకి డాంబర్ రోడ్డు లేకపోవడం, ఉన్నటువంటి ఆ మట్టి రోడ్డులో అనేక ప్రమాదాలు జరగడం ముఖ్యంగా రైతులు వర్షాకాల సమయంలో చాలా ఇబ్బందులు పడడం... వంటి సమస్యల దృష్ట్యా.. గ్రామంలోని ఇట్టి సమస్యను ప్రధాన సమస్యగా చూపిస్తూ... సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని సమర్పించి పలు సమస్యలు చెప్పడం జరిగింది. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మొదటి విడత లోనే మంజూరు చేస్తాననే హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కాళీ పద్మ వెంకన్న, ఉప సర్పంచ్, మల్లెపాక నరేష్, వార్డు సభ్యులు,రేణుక సోమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోరేం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేమిడి ఉపేందర్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## సుదర్శన యాగ సహిత

# శ్రీవారి కళ్యాణ మహోత్సవం

**కోరుట్ల, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** శ్రీ వాసవి కళ్యాణ భవనం జోహార్ రోడ్, కోరుట్ల సంఘం ఆవరణలో అంగరంగ వైభవంగా జగద్గురువులు ఆది శంకరాచార్యులు హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి





ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ శ్రీమాన్ శ్రీ శ్రీ తాళ్లపాక స్వామీజీ (హరి నారాయణ చార్యులు) తాళ్లపాక వంశస్థులు కన్యాదాతలుగా నిర్వహించారు. పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ గారి వైదిక నిర్వహణలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకేర్య దాతలు కట్కం,జగదీశ్వర్ ,గోసికొండ కుమారస్వామి ,మంచాల జగన్, రుద్ర సుధాకర్, బండి సురేష్ ,సిరిమల్లె రవి ప్రకాష్, భీమనాతి రమేష్ ,బెజ్జారపు శ్రీధర్, కర్నాల కిషోర్ , నల్ల రతన్ అల్లే నరేంద్ర , నేమురి విజయ్, కట్కం శివ మరియు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

### కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో

## మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యం పంపిణీ

**మోటకొండూర్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మొగుళ్ళ అలివేలు కుటుంబ సభ్యులను కంది



శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్స్ శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాంచారి పేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ పైళ్ల దయాకర్ రెడ్డి ముస్కు పుల్లారెడ్డి పీసరి మల్లారెడ్డి కందడి యాదిరెడ్డి కందడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం

**కోరుట్ల, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** జగిత్యాల జిల్లా కోరుట్ల నూరు బాషా సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన నూర్ భాషా కుల సర్పంచులను కోరుట్ల నూర్ భాషా సంఘం సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల నూర్ భాషా సంఘం అధ్యక్షులు రాజ్ మహమ్మద్, ఉపాధ్యక్షులు మౌలానా, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఉస్మాన్, క్యాషియర్ యాసీన్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కోరుట్ల సొంత భవనమైన దూదేకుల సంఘంలో చిన్న మెట్పల్లి సర్పంచ్ ఎండి రహీం, దూలూరు సర్పంచ్ ఎండి అజీమ్, నమిలికొండ సర్పంచ్ ఎండి షాబుద్దీన్ ని సన్మానించుకోవడం జరిగింది ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వీరు సర్పంచిగా ఎదగడం చాలా ఆనందకరనీయమని తెలుపుతూ ఇదేవిధంగా అంచలంచలుగా ఎదగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ ఇది మా ఘనత కాదని మా ఊరి ప్రజలకు మేము చేసిన మంచి పనుల వల్ల గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులుగా ఏర్పడి కుల మత వర్గ విభేదాలు లేకుండా వారు మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చారని ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు దూదేకుల కులానికి ఎదుగుదలకు పిల్లల చదువుల అభివృద్ధికి మా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని మమ్మల్ని గుర్తించి సన్మానించిన కోరుట్ల దూదేకుల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం కార్యవర్గం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు నర్సిరెడ్డికి ఘన నివాళి

**వలిగొండ, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి రాష్ట్ర సాధన ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వలిగొండ మండలం ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి అనారోగ్యం వలన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఉద్యమకారుడు మృతి చెందారన్న వార్త తెలియడంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పిడి యాక్ట్ పెట్టిన లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ యోధుడు డాక్టర్ చెరుకు సుధాకర్ నోముల నర్సిరెడ్డి పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం పెట్టి ఘనంగా నివాళు



లర్పించారు .ఈ సందర్భంగా డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలు వృధా కావన్నారు .చరిత్రలో ఉద్యమకారులు నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ ,టీయూజెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగీశెట్టి క్రిస్టఫర్, రిపోర్టర్ పడమటి దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, పలుసం రమేష్ ,కొమురెల్లి సంజీవరెడ్డి, డేగల పాండు ,నరేష్ రెడ్డి, ఈతప మల్లేశం, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మారగొని శ్రీనివాస్ గౌడ్, పబ్బు నరసింహ, శీలం స్వామి, ఎక్కల దేవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**గట్టుప్పల, జనవరి 04 (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో గట్టుప్పల కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానంలో



ఎమ్మెల్యే గారికి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు చేయించి ప్రసాదం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు ఎమ్మెల్యే కు అందజేశారు. కలిసిన వారిలో సర్పంచ్ నామని జగన్నాథం, ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నామనీ బుచ్చయ్య మాధగాని సత్తయ్య , చెరుపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు

**చౌటుప్పల్, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో ఉన్న ఆదిమావిష్ణు దేవాలయంలో మొన్న జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం హుండీ లెక్కింపు జరిగినది హుండీ లెక్కింపు జరపగా బ్రహ్మోత్సవాల సందర్భంగా 1,62,000 రూపాయలు



దేవాలయమునకు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతము జంగారెడ్డి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి అత్తాపురం వెంకట్ రెడ్డి సర్పంచ్ సుర్వి గౌరీ శ్రీను గౌడ్ గట్టు సుధాకర్ పన్నాల రాజు రెడ్డి రమేష్ దానయ్య సాలయ్య రాము మైసయ్య సత్తయ్య మనోహర్ గుప్తా శ్రీను రాములు బిక్షపతి శ్రీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మేదరి మహేంద్ర కులము నుండి గెలుపొందిన సర్పంచ్, వారికి సన్మాన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**కోరుట్ల, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రావ్యాప్తంగా 50 మంది వార్డు మెంబర్లు గా 10 మంది సర్పంచులుగా గెలుపొందారు వీరందరికి శాలువా కప్పి మెమోరంటం అందజేసి సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం అధ్యక్షులు జెర్రీయ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ కోశాధికారి ఉమా మరియు జగిత్యాల జిల్లా మేదర సంఘం అధ్యక్షులు ఇందూరి గంగాధర్ కోరుట్ల మేదర సంఘం అధ్యక్షులు చెలివేరి విజయ్ మలుమూరి రాజమౌళి మొలుమూరు చంద్రమా మామిడిపల్లి శ్రీనివాస్ చిలివేరి లక్ష్మరాజం 33 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు మరియు మహేంద్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరాలుగా మేదరి కులాన్ని ఎస్సీ ఎస్టీ లో కలపాలని మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు కానీ జరగలేదు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మేదరి కులాన్ని ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు భారత దేశంలో మిగతా అన్ని రాష్ట్రాలలో మేదర్ కులం ఎస్సీ ఎస్టీ లో ఉన్నదని ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే బీసీగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు గత 10 సంవత్సరాలుగా మేధారులకు సబ్సిడీలో ప్రభుత్వం అందిస్తున్న వెదురును నిలిచిపోయింది ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతాన్ని టైగర్ జోన్గా ప్రకటించి బెదిరిని నిలిపివేయడంతో వెదురుపై ఆధారపడి బతుకుతున్న మేదర్ల జీవన విధానంలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు ప్రభుత్వం త్వరగా స్పందించి గతంలో ఎలాగైతే మేధారులకు వెదురు సబ్సిడీలో అందుతుండెను అలాగనే మళ్లీ సబ్సిడీగా వెదురు సరఫరా చేయాలని కోరారు.



## రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి తామంతా అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రజా క్షత్రంలో ఉంటూ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న శ్రీనివాస్ రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ 1 అధ్యక్షులు గోద పాండు యాదవ్, నవయూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార్ స్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, మరియు కిరణ్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజలతో బీఆర్ఎస్ పార్టీ ముఖాముఖి కార్యక్రమం

### "మీ సమస్య – మా బాధ్యత" కార్యక్రమంలో ప్రజల సమస్యలు విన్న బీఆర్ఎస్ నేతలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 04 (వార్త వేదిక సూర్య):**
ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "మీ సమస్య ఉ మా బాధ్యత, ప్రజలతో ఉ ప్రజల కోసం" అనే కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని 127 మణికొండ, 128 నెక్నంపూర్ ద్వంద డివిజన్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చింతచెట్టు బట్టర్ ఫ్లై సర్కిల్ పరిసర ప్రాంతాల్లో నివసించే స్థానిక ప్రజలతో బీఆర్ఎస్ నాయకులు ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా దోమల బెడద తీవ్రంగా ఉండటం, ఆనందా హోమ్స్ వాహనాల నిరంతర రాకపోకల వల్ల రహదారులు దెబ్బతిని దుమ్ముఉధూళి కారణంగా వాయు కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవడం, కుక్కల బెడద అధికంగా ఉండటం వంటి సమస్యలను స్థానికులు వివరించారు. అలాగే రహదారి పక్కన గుర్తింపు లేని డాక్టర్లు, టెక్నిషియన్లు లేకుండానే హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ మందులు విక్రయించడం, రక్తపోటు




మరియు మధుమేహ పరీక్షలు చేయడం జరుగుతోందని పిర్యాదు చేశారు. స్థానికులు లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కార దిశగా చర్యలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చారు. ప్రజా సంక్షమమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరామ్, శ్రీధర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, దేవి ప్రియ, వెంకట రామ్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ

### ఖమ్మం 'బహిరంగ సభ'ను విజయవంతం చేయాలి: ఏఐటియుసి, సిపిఐ నాయకుల పిలుపు

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 04 ( వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్: ఏఐటియుసి (ఏఐటీయూసీ) మరియు తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం (బి ఓ సి) రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో కార్మికులకు లేబర్ కార్డులు, ఈ-శ్రమ కార్డులను పంపిణీ చేశారు. స్థానిక ఏఆర్ దేవరాజ్ భవన్‌లో సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింహారావు, బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. రాజేంద్రనగర్ పరిధిలోని చింతల్‌మెట్, హైదర్‌గూడ, బుద్వేల్ వంటి లేబర్ అడ్డాల్లో వేలాది మంది కార్మికులు కార్డులు లేక ప్రభుత్వ ఫలాలను అందుకోలేకపోతున్నారని, ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొంది లబ్ధి పొందాలని సూచించారు. జనవరి 18న ఖమ్మంలో జరగబోయే




సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ‹ఇంటికో మనిషి – ఊరికో బండి అన్న నినాదంతో




కార్మిక వర్గం తరలిరావాలని కోరారు.కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ప్రస్థానం: సిపిఐ ఏర్పడి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి కార్మిక ఉద్యమాల వరకు సిపిఐ చేసిన పోరాటాలను వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జి. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి షేక్ షఫీ, కౌన్సిల్ సభ్యులు జే. సదానంద గౌడ్, సయ్యద్ కాజా, నర్సిరెడ్డి, సాబీర్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం ,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## మలక్‌పేట టీవీసీసీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ లూయిస్ బ్రెయిలి జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ జనవరి 04 (వార్త వేదిక సూర్య)**
మలక్‌పేట టీవీసీసీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా డాక్టర్ లూయిస్ బ్రెయిలి 218 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ సంక్షమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, శాఖ డైరెక్టర్ శైలజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లా డుతూ...నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో కోటి ఉద్యోగాలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చామని వికలాంగుల స్వయం సమృద్ధి సాధించేలా రాష్ట్రంలో వికలాంగుల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ను ఇప్పటికే దాదాపు 6000 గ్రూపులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా వికలాంగులకు అందించే పరికరాలు 40 శాతం బెంచ్ మార్క్ వైకల్యానికి అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా వికలాంగులకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి వికలాంగుల సంక్షమంలో ఆర్థికంగా వృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల నేతలు పాల్గొన్నారు







## రాష్ట్ర మంత్రులను కలిసిన వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**సికింద్రాబాద్ జనవరి 04(వార్త వేదిక సూర్య):**
ఆదివారం సెక్రటేరియట్ లోని తెలంగాణ ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మరియు బిసి సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ వికలాంగుల వాయవృద్దుల ట్రాన్స్ జెండర్ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**